**WALK-IN INTERVIEW**

Principals & Vice Principals, Faculty for IIT & NEET (Math, Physics, Chemistry & Biology), Teachers (For Pre-Primary, Primary, Middle and High School) Non Teaching, PET, Incharges, Accountants, Receptionists.

Written test & Demo on April 15th,16th,17th,18th,19th and 20th (10 am to 4 pm) at all our campuses

www.trivenitalentschools.com

Triveni® TALENT SCHOOLS
IIT & NEET Foundation

• Kothagudem
• Khammam
• Hyderabad

Beside District Court, Kaviraj Nagar, Khammam.
Ph: 88855 66627 / 28

Candidates can send resumes to *info@trivenischools.com*

**కెరటం న్యూస్**
( సామాన్యుడి ఆయుధం )

గురువారం 17 ఏప్రిల్ 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ప్రజాహక్కుల రక్షణ కమ్యూనిస్టుల బాధ్యత

- ఆహారం, ఇల్లు, ఉపాధి, విద్యా, ఆరోగ్యం, పింఛన్ హక్కులుగా ఉండాలి...
- సీపీఐ(ఎం) 24వ మహాసభల తీర్మానాలపై పోరాటంతోనే శ్రీకాంత్ కు నివాళి
- ప్రతి దేశంపైనా ట్రంప్ నిర్ణయాల ప్రభావం... స్వేచ్ఛావాణిజ్యంపై ఆంక్షలు
- యర్రా శ్రీకాంత్ సంస్మరణ సభలో పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు
- ఎర్రజెండాను కాపాడిన ధీరుడు శ్రీకాంత్ : కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని
- బలమైన ఉద్యమాల నిర్వహణే కర్తవ్యం: రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రజా హక్కుల పరిరక్షణ కమ్యూనిస్టుల బాధ్యత అని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. మధురైలో ఇటీవల జరిగిన పార్టీ 24వ ఆలిండియా మహాసభల్లో ఆహారం, ఇల్లు, ఉపాధి, విద్యా, ఆరోగ్యం, పింఛన్లను దేశంలోని ప్రతి పౌరుని హక్కులుగా చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. ఈ తీర్మానాల అమలుకు ఉద్యమాలు నిర్వహించాలని మిగతా 2లో..



# రేపటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా సెమినార్లు

- జీపీఓల విధివిధానాలపై అవగాహన..
- 33 జిల్లా కేంద్రాలలో నిర్వహణ.
- అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయండి...
- టీవీఆర్ఓడబ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు
- ముఖ్య అతిథులుగా హాజరుకానున్న రెవెన్యూ ప్రముఖులు
- 33 జిల్లాల జీపీఓలు

4






3

# రాజీవ్ యువ వికాసం గేమ్ చేంజర్

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

# ఖమ్మంలో కాంగ్రెస్ నిరసన జ్వాల..

- సోనియా, రాహుల్ గాంధీపై ఈడీ చర్యలకు ధర్నా

5



## బిలీఫ్ హాస్పిటల్ ఎండీ రమాజ్యోతి ఔదార్యం

- ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్లజోళ్లు...
- అందజేసిన ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

వేసవి ప్రారంభం కావడంతో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ఎదుర్కొనే అవస్థలను కొంత వరకు తగ్గించడానికి పోలీస్ ఉన్నతాధికారులు పలు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే ట్రాఫిక్ విధులు నిర్వర్తించే సిబ్బందికి చలువ కళ్లజోళ్లను బుధవారం పంపిణీ చేశారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ సిబ్బందికి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని ఉద్దేశ్యంతో నగరంలోని బిలీఫ్ హాస్పిటల్ సౌజన్యంతో అందజేసిన చలువ కళ్లజోళ్లను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, మేడంపూడి రామజ్యోతి, (బిలీఫ్ హాస్పిటల్స్ మేనేజంగ్ డైరెక్టర్) చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ ...ఎండ తీవ్రతను తట్టుకొని విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి కంటికి ఎలాంటి ప్రమాదం కలగకుండా అందజేసిన చలువ అద్దాలను ప్రతీ ఒక్కరు చక్కగ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ మోహన్ బాబు, ఆర్ ఐ సాంబశివరావు, ఎస్సై వెంకన్న, సాగర్, రాము పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో భూ భారతి చట్టంపై నేడు అవగాహన సదస్సు...

- జయప్రదం చేయండి..తుంబూరు దయాకర్ రెడ్డి



**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

ప్రజల భూ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూ భారతి, నూతన ఆర్ ఓ ఆర్ చట్టం పై ఈనెల 17వ తేదీన అనగా గురువారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని వాసవి భవన్ లో అవగాహన సదస్సు జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సుకు ఇతర రెవెన్యూ శాఖ అధికారులు, నిపుణులు పాల్గొని సందేహాలను నివృత్తి చేస్తారని పేర్కొన్నారు. కావున రైతు సోదరులు, భూ యజమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ప్రజాహక్కుల రక్షణ కమ్యూనిస్టుల బాధ్యత

(మొదటిపేజీ తరువాయి..)

పిలుపునిచ్చారు. ఈ హక్కులు సాధనే పార్టీ జాతీయ మహాసభలకు ప్రతినిధిగా హాజరై మృతి చెందిన యర్రా శ్రీకాంత్ కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఖమ్మంలోని త్రీటౌన్ బోస్ బొమ్మ సెంటర్లో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ సంస్మరణ సభకు బీవీ రాఘవులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ట్రంప్ నిర్ణయాల ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉందన్నారు. ప్రపంచ దేశాలకు 125 శాతానికి పైగా వాణిజ్యసుంకాన్ని మోపేందుకు సిద్ధమయ్యాడన్నారు. గ్రీన్ కార్డులు, హెచ్1బీ వీసాలనూ రద్దు చేస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. స్వేచ్ఛావాణిజ్యంపై ఆంక్షలు తెస్తున్నట్లు చెప్పారు. పార్టీ ఆలిండియా మహాసభల్లో ఇద్దరు కామ్రేడ్స్ గుండెపోటుకు గురైనట్లు తెలిపారు. వీరిలో ఒక్కరు కేరళ మాజీ మంత్రి మణి... ఆయన కోలుకున్నారని, కానీ యర్రా శ్రీకాంత్ కోలుకుంటున్నట్టే కోలుకొని మృతి చెందటం బాధాకరమన్నారు. శ్రీకాంత్ మృతి పార్టీకి, ఆయన కుటుంబానికి తీరని లోటని నివాళి అర్పించారు. దేశవ్యాప్తంగా గడ్డుస్థితులు ఉన్న నేపథ్యంలో విస్తృతంగా ఉద్యమాలు నిర్వహించాల్సిన సమయంలో శ్రీకాంత్ లాంటి ప్రజలతో మమేకమయ్యే లక్షణం ఉన్న కమ్యూనిస్టు మన నుంచి దూరం కావటం ప్రజా ఉద్యమాలకు తీరని నష్టమన్నారు.

### లేబర్ కోడ్ల అమలును నిరసిస్తూ మే 20న సమ్మె

నాలుగు లేబర్ కోడ్లను మే నెల నుంచి అమలు చేస్తామని ప్రధాని మోడీ ప్రకటిస్తున్న నేపథ్యంలో వచ్చేనెల 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చామన్నారు. ఈ కోడ్ లు అమలైతే కార్మికులు తమ బెనిఫిట్స్ అన్నింటినీ కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన వక్ఫ్ చట్టాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఛత్తీస్‌గఢ్, బస్తర్ ప్రాంతాల్లో మావోయిస్టుల పేరుతో గిరిజనులను హతమారుస్తున్నారని తెలిపారు. గిరిజనులను తరమివేసి అటవీ సంపదను హస్తగతం చేసుకోవాలనే యోచనలో మోడీ ప్రభుత్వం ఉందన్నారు.

### ప్రజా హక్కుల రక్షణకు ఉద్యమించాలి...

ప్రజా హక్కుల పరిరక్షణకు ఉద్యమించాలని బీవీ రాఘవులు పిలుపునిచ్చారు. సీపీఐ (ఎం) అలిండియా 24వ మహాసభలు ఈ మేరకు తీర్మానం చేశాయన్నారు. తినడానికి తిండి, ఉండటానికి ఇల్లు ప్రతి ఒక్కరికీ ఉపాధి, విద్యా, ఆరోగ్యం, వృద్ధాప్యంలో పింఛన్లను పథకాలుగా కాకుండా హక్కులుగా గుర్తించాలని మహాసభల్లో తీర్మానించినట్లు తెలిపారు. ఈ హక్కుల సాధనకు కమ్యూనిస్టులు ఉద్యమించాలని



పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకు పోవడమే శ్రీకాంత్ కు నిజమైన నివాళి అన్నారు. సీపీఐ(ఎం) అఖిల భారత కమిటీ తరపున శ్రీకాంత్ మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.



### కష్టాలొస్తే గుర్తొచ్చేది కమ్యూనిస్టులే : తమ్మినేని వీరభద్రం

ప్రపంచీకరణ ప్రక్రియలో భాగంగా ఆచరణలోకి తెచ్చిన స్వేచ్ఛా వాణిజ్యంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆంక్షల్లో భాగంగా పన్నులు విధిస్తున్నాడని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. అమెరికాకు పోటీగా మారిన సోషలిస్టు దేశం చైనాను నియంత్రించేందుకు ఆ దేశ ఎగుమతులపై ట్రంప్ 140% సుంకం విధిస్తున్నాడని తెలిపారు. 44వేల కోట్ల డాలర్ల చైనా ఉత్పత్తులపై పన్నులు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ పన్నులను ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు వ్యతిరేకిస్తున్నా ప్రధాని మోడీ నోరువిప్పటం లేదన్నారు. ప్రపంచ సెబబడిదారి విధానానికి అమెరికా నాయకత్వం వహిస్తుందన్నారు. బతుకే భారమయ్యే రోజులు రాబోతున్నాయి.. ఆ రోజు కాపాడేది కమ్యూనిస్టులేనని, కష్టమొస్తే కమ్యూనిస్టుల దగ్గరకు రావాల్సిందేనని తెలిపారు. మంత్రి పదవి ఇవ్వకపోతే సంగతి చూస్తామని సీఎంను హెచ్చరించే స్థితి వచ్చిందను, గీత దాటితే చర్యలు తప్పవని ముఖ్యమంత్రి పార్టీ శ్రేణులను హెచ్చరిస్తున్నారంటే గీత దాటే పరిస్థితులు వచ్చినట్టేగా అన్నారు. కాంగ్రెస్ చేసిన వాగ్దానాలు అమలు కావట్లేదన్నారు. ఖమ్మం జిల్లాలో పార్టీ విచ్ఛిన్న సందర్భంలో ఎర్రజెండాను కాపాడిన ధీరుడు యర్రా శ్రీకాంత్ అని పేర్కొన్నారు.

### అసమానతలపై ఉద్యమాలు: జాన్ వెస్లీ

దోపిడీ, అసమానతలను రూపుమాపటమే కర్తవ్యంగా ఉద్యమాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. శాస్త్రీయ భావాలు పెంపొందుతున్న తరుణంలో మనువాద ధోరణులు, మూఢవిశ్వాసాలను పెంపొందించే శక్తులు పుట్టుకొస్తున్నాయన్నారు. అసమానతలు లేని సమాజం కోసం పోరాడాల్సిన దశలో అందరితో కలిసిపోయి ప్రజా మన్ననలు పొందిన నాయకుడు శ్రీకాంత్ దూరం కావలం నష్టదాయకం అన్నారు. ఇంకా ఈ సంస్మరణ సభలో పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్ బాబూరావు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి. పోతినేని సుదర్శన్. బండారు రవికుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గవీటి సరళ, నగర మేయర్ పునుకొల్లు నీరజ, డాక్టర్ యలమందలి రవీంద్రనాథ్, జీవీ మాల్ అధినేత గుర్రం ఉమామహేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, కార్యదర్శులు మెంతుల. శ్రీశైలం, చిన్నికృష్ణారావు మాట్లాడారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు. సభ ప్రారంభానికి ముందు యర్రా శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలలు, పూలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతికి సంతాపంగా మౌనం పాటించారు. ఈ సభలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, మాచర్ల భారతి, బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వర్లు, బొంతు రాంబాబు, మాదినేని రమేశ్, భూక్యా వీరభద్రం, బండి పద్మ. సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు భార్య యర్రా సుకన్య, కుమారులు రంజిత్. శ్రవంత్, జ్ఞానేశ్, సోదరులు యర్రా రమేష్, యర్రా గోపి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం గేమ్ చేంజర్

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వనం నాగయ్య, కెరటం న్యూస్

తెలంగాణ నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రూపొందించినది రాజీవ్ యువ వికాసం. ఈ పథకం పట్ల మానవీయ కోణంలో స్పందించండి.రాజీవ్ యువ వికాసం ఒక సాధారణ సంక్షేమ పథకం గా చూడవద్దు. రాజీవ్ యువ వికాసం స్కీంలో 50 వేల వరకు 100% సబ్సిడీ, ఒక లక్ష వరకు 90% సబ్సిడీ, 2 లక్షల వరకు 80% సబ్సిడీ, 4 లక్షల వరకు 70% సబ్సిడీ లోన్లు.. ఈ పథకాన్ని నిరంతరం ప్రభుత్వం పర్యవేక్షణ చేస్తుంది. నిరుద్యోగులకు బ్యాంకులు సహాయంగా ఉండాలి. ప్రజా ప్రభుత్వం సేవారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. సంపద సృష్టించి.. సృష్టించిన సంపదను ప్రజలకు పంచడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ




రాష్ట్రంలో పదేళ్లలో నిరుద్యోగుల ఆశలు నెరవేరలేదు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధికై వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. మానవ వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది. రాష్ట్ర ప్రభుత్వం 6,000 కోట్లు ఖర్చు పెడుతుంది, బ్యాంకర్లు 1,600 కోట్లు లింకేజీ ఇచ్చేందుకు ముందుకు రావాలి. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించాలి. రాజీవ్ యువ వికాసం పథకం కింద లబ్ధి పొందే యువకులకు వ్యాపారం చేసుకోవడం, లాభాలు సాధించడంపైన అధికారులు కనీసం మూడు రోజుల నుంచి 15 రోజుల వరకు శిక్షణ ఇస్తారు. వ్యాపారంలో ఇబ్బందులు ఏర్పడితే శిక్షణ సంస్థలు మద్దతు ఇస్తాయి . కొన్ని ప్రాంతాల్లో కమర్షియల్ బ్యాంకులు మాత్రమే ఉంటాయి, మరికొన్ని ప్రాంతాల్లో రూరల్ బ్యాంకులు ఉంటాయి,ఈ పథకం విజయవంతం చేసేందుకు బ్యాంకర్లు పరస్పరం సహకరించుకోవాలి. రాజీవ్ యువ వికాసం గేమ్ చేంజర్.నిరుద్యోగ యువత జీవితాలు మారుతాయి, బ్యాంకర్లకు మంచి పేరు వస్తుంది.

# ఆహా ఏమి రుచి.. తినాలి మైమరచి

- సన్నబియ్యంతో సహపంక్తి భోజనం..
- కాంగ్రెస్ నాయకులు, మండల అధికారుల హర్షం

చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి

చింతకాని మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పంపిణీ లో భాగంగా బుధవారం చెన్నకేశవస్వామి దేవాలయ కమిటీ నెంబర్ తూము బిక్షం ఇంట్లో వారితో కలిసి భోజనం చేసిన నాయకులు అధికారులు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ కూరపాటి అనంతరాజు మాట్లాడుతూ. ఈ సన్న బియ్యం లబ్ధిదారులు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఅంబటి మాట్లాడుతూ... సన్న బియ్యం పథకంతో పేదవాళ్ల జీవితాల్లో వెలుగులు రావటంప్రారంభమైందని అన్నారు. సన్న బియ్యం రీసైకిలింగ్ పాల్పడొద్దు అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో... మండలం ఎంపీడీవో చంచు శ్రీనివాసరావు, ఆర్ ఐ రఘు,చింతకాని ఎస్సై నాగుల్ మీరా, ఆర్ ఐ రఘు, ఏ ఎస్ ఐ లక్ష్మణరావు, మండల వైద్యాధికారి అల్తాఫ్, జిల్లా



సీనియర్ కాంగ్రెస్ నాయకులు %ం% ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్, మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు తోటకూరి ప్రగతి,సట్టు



వెంకటేశ్వర్లు,మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మనం చిన్నప్ప, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే పాషా, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాట్ల చంద్రం, చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ మజీద్, సీతంపేట మాజీ సర్పంచ్ నారపోగు కొండల్ రావు, మైనార్టీ నాయకులు ఎస్కే కాసిం, నాగిలిగొండ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, లచ్చగూడెం మాజీ సర్పంచ్ గొడుగు రమేష్, నాగులవంచ సొసైటీ నెంబర్ శ్రీనివాసరావు, తిమ్మినేనిపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్,ఇటుకురాళ్ళ లెనిన్, బండి పూర్ణచంద్రరావు, చెన్నకేశవ స్వామి దేవాలయ కమిటీ నెంబర్స్ దేశబోయిన వెంకటేశ్వర్లు, కొమ్మిని రామారావు, పెద్దగొండ్ల వెంకటనారాయణ, చెరుకుపల్లి రాంబాబు,బండి శ్రీను,లగడపాటి సాయి, శ్రీరాముల నాగేశ్వరరావు,వివిధ సిబ్బంది తదితరులు. పాల్గొన్నారు.

# ఈనెల 21న తెలంగాణ ఇంటర్ ఫలితాలు

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ముగించబడ్డాయి, మరియు ఇప్పుడు విద్యార్థులు ఫలితాలను కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. సమయంలో, విద్యార్థుల మనసులో టెన్షన్ పెరిగిపోతున్నది, అలాగే వారు ప్రశాంతంగా విరామం తీసుకోవాలని కోరుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 9,96,971 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ప్రస్తుతం, పరీక్ష పత్రాల మూల్యాంకనాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ సంవత్సరం మూల్యాంకనంలో కొత్త విధానాన్ని అమలు చేస్తోంది. పరీక్ష ఫలితాలు




విడుదలయ్యాక, ఫెయిల్ అయిన విద్యార్థుల ప్రశ్నాపత్రాలను మరోసారి వేరిఫై చేయడం జరుగుతుంది. అలాగే, అధికారులు ఎలాంటి తప్పులు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మొత్తం వాల్యుయేషన్, మార్కుల డిజిటలైజేషన్ వారం రోజుల్లో పూర్తి చేయాలని తెలుస్తోంది. తెలంగాణ ఇంటర్ బోర్డు ఏప్రిల్ 21న ఇంటర్ ఫలితాలను విడుదల చేయడానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తుంది. ప్రతిసారి ఇంటర్ ఫలితాలు విడుదల చేసిన తరువాత, రీ వాల్యుయేషన్‌కు అవకాశం ఉంటుంది. దీని కోసం ప్రతి సబ్జెక్టుకు 600 రూపాయలు వసూలు చేయబడతాయి. విద్యార్థులు తమ ఫలితాలను https://tgbie.cgg.gov.in లింక్ ద్వారా చెక్ చేసుకోవచ్చు. వాట్సప్ ద్వారా కూడా ఫలితాలను పొందడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

## 165 మంది స్పౌజ్ ఉపాధ్యాయులకు బదిలీ ఉత్తర్వులు

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

317 జీఓ ద్వారా ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లి గత మూడు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న మరో 165 మంది భార్య,భర్తల బదిలీలు ఈ రోజు విడుదల అయ్యాయని, 317 లో బదిలీపై వేరే ప్రాంతాలకు వెళ్లి ఎన్నో ఇబ్బందులు పడుతున్న భార్య,భర్త ఉపాధ్యాయులను వారి స్పౌజ్ వద్దకు పంపాలని యుటియఫ్ గా అనేక పోరాటాలు నిర్వహించామని రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు 165 మంది ఉపాధ్యాయులకు స్పౌజ్ ఉత్తర్వులు వెలువరించడం జరిగిందని. వీరందరూ ఏప్రియల్ 22వ తేదీన రిలీవై ఏప్రియల్ 23వ తేదీన నూతన జిల్లాల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. 317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలని, వారి సొంత జిల్లాలకు పంపాలని ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన హామీని అమలు చేయాలని టియస్ యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్.రంజాన్, పారుపల్లి. నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

## గోడౌన్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల



సూర్యాపేట, కెరటం న్యూస్ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోదాడ లోని గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ఆకస్మికంగా తనకి చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను రిజిస్టర్ లను తనిఖీ చేశారు,వేబ్రిడ్జి ను పరిశీలించారు.అలాగే కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేదా అనే అంశంపై కూడా ఆయన సందర్భంగా ఆరా తీశారు.. గోదాముల్లో మిల్లర్లు అప్పగిస్తున్న సన్న బియ్యాన్ని నిల్వ చేస్తున్నారు..ఈ సన్న బియ్యాన్ని పరిశీలించారు..హమాలీల సమస్యలను తెలుసుకున్నారు.

## దాసోజుకి ఎంపీ రవిచంద్ర శుభాకాంక్షలు



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాసనమండలి సభ్యులుగా ప్రమాణం చేసిన డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.శాసనమండలికి ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన బీఆర్ఎస్ నాయకులు, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు శ్రవణ్ బుధవారం లెజిస్లేటివ్ కౌన్సిల్ లోని చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఛాంబర్ లో పదవీ ప్రమాణం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్సీ శ్రవణ్ కు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## కష్టాల కడలి లో చీమలపాడు గ్రామ ప్రజలు



**కారేపల్లి, కెరటం న్యూస్**

సంక్షేమ పథకాలు అమలు జరగక, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరా ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, వంటి సంక్షేమ పథకాలు అమలు కాకపోవడం వలన గ్రామ మాలకు నిధులు ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల కష్టాలకడైలో చీమలపాడు గ్రామం గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సిపిఎం నిర్వహించిన గ్రామ సర్వేలలో ప్రజలు చెబుతున్నారని ఈ సమస్యల పరిష్కారం కోసం గ్రామస్థాయి నుంచి పోరాటా లు సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలు నిర్వహిస్తారని సిపిఎం చీమలపాడు శాఖ కార్యదర్శి యనమనగండ్ల రవి మండల కమిటీ సభ్యులు అజ్మీర ఆ శోభన్ బాబు తెలిపారు. గ్రామంలో ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా రైతు రుణమాఫీ గిరిజన గిరిజన ఇతరులకు ఇవ్వవలసిన ఆకుపత్రాల సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఉద్యమిస్తారని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు. ఈ సర్వేలో సిపిఎం పార్టీ సభ్యులు రాచర్ల రణధీర్ , గోకినపల్లి పల్లి భారతి లక్ష్మి, ధరావత్ వినోద్ కిషన్, మంజిలాల్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర విషాదం

- **ఒక్కరోజుతేడాతో దంపతులు మృతి**





**ప్రత్యేక ప్రతినిధి, కెరటం న్యూస్**

భర్తను కోల్పోయిన భార్య, ఈ విషాదాన్ని తాళలేక ఒక్కరోజు తేడాతో తనువుచాలించి కానరాని లోకాలకెళ్ళింది. ఇంత హృదయవిదార, విషాద సంఘటన ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం ఏలువారిగూడెంలో గ్రామంలో జరిగింది. తిరుమలయపాలెం గ్రామంలో మా ఇంటిప్రక్కన ఉండే తురక పద్మ అనే అమ్మాయికి 45 ఏలువారిగూడెంలో దిండు ఉపేందర్ 50 తో తురక పద్మ కు 25 ఏళ్లకిందట వివాహమయింది. ముగ్గురు పిల్లలతో కలిసి జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 14 వ తేదీన గుండెపోటుతో ఉపేందర్ ఆకస్మికంగా దుర్మరణంపాలయ్యాడు. గుండెలవిసేలా ఏడ్చిన పద్మ ఒకరోజు గడిచిన తర్వాత ఉదయం భర్త ఇష్టంగా తినే ఆహారం వండి, వడ్డించి జీవి పోయిన దగ్గర దండంపెట్టి ఉన్నఫలంగా కుప్పకూలి పోయింది. పరిణామానామం నుండి తేరుకొని హడావిడిగా తిరుమలయపాలెం లోని సివిల్ హాస్పిటల్ కు తీసుకువచ్చేసరికే ఆమె ప్రాణం అనంతవయువుల్లో కలిసిపోయింది. తల్లి దండ్రులను కోల్పోయిన అనాధలుగా చేసి వెళ్లడంతో ఆ బిడ్డలు రోదిస్తున్న తీరు వర్ణనాతీతం. చూస్తూ చూస్తుండగానే ఇద్దరిని కోల్పోవడం విచారకరమని గ్రామస్తులు వారితో తమ అనుబందాన్ని తలపోసుకుంటున్నారు. ఈ సంఘటన నేపథ్యంలో బంధువులు, తెలిసిన వాళ్ళు, గ్రామస్థులు శోకసముద్రంలో మునిగిపోయారు. ఈ సంఘటన చూస్తే విధి ఎంత విచిత్రంగా, వికృతంగా ఉంటుందో చెప్పలేం.

# రేపటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా సెమినార్లు

- **జీపీఓల విధివిధానాలపై అవగాహన..**
- **33 జిల్లా కేంద్రాలలో నిర్వహణ.**
- **అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయండి...**
- **టీవీఆర్ఓడబ్ల్యూఏ రాష్ట అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు**
- **ముఖ్య అతిథులుగా హాజరుకానున్న రెవెన్యూ ప్రముఖులు**
- **33 జిల్లాల జీపీఓలు సద్వినియోగం చేసుకోవాలి..**

**హైదరాబాద్, కెరటం న్యూస్ ప్రతినిధి**



గ్రామ పాలన ఆఫీసర్స్(జీపీఓ) విధులు - బాధ్యతలు అనే అంశంపై (జీపీఓ లుగా రావడానికి ఆప్షన్ ఇచ్చిన వీఆర్వోలు, వీఆర్ ఏ లకు) అవగాహన కల్పించేందుకు వీలుగా ఈ నెల 19వ తేదీన ఖమ్మం వేదికగా ఖమ్మం భద్రాద్రి జిల్లాల వీఆర్వో వీఆర్ఏలకు ప్రత్యేక సెమినార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన సెమినార్ కు సంబంధించిన వివరాలను తెలిపారు ప్రధానంగా రెవిన్యూ వ్యవస్థ కు కొత్త రూపం ఇస్తూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టంలోని అంశాలను భూభారత్ చట్టం నిర్వహణలో గ్రామస్థాయి ఆఫీసర్లుగా ఉండే జిపిఓలకు అవగాహన కల్పించేందుకే ఈ సెమినార్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఇందులో భాగంగా 1) గ్రామ లెక్కలు- నిర్వహణ, 2) అన్ని రకాల ధ్రువీకరణల జారీ కై... విచారణ నివేదికలు సమర్పించుట,3) ప్రభుత్వ భూములు( చెరువులు, శిఖం భూములు, కాలువల భూములు, అన్ని రకాల ప్రభుత్వ భూములు) ఆక్రమణ- విచారణ, ప్రభుత్వ భూముల రక్షణ కల్పించుట, 4) భూవివాదాలు - విచారణ నివేదికలు - సర్వేయర్ కు సహకరించుట, 5) ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రాణనష్టాలు సంభవించకుండా... పంటలు ఆస్తి నష్టం జరిగినప్పుడు..నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి చేరవేయుట..పునరావాసం కల్పించుట, ... అవగాహన కల్పించుట, 6 ) ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల అమలులో... లబ్ధిదారులు ఎన్నిక... అవగాహన కల్పించుట, 7 ) సమస్త ఎన్నికల విధులు- వీఆర్వోల బాధ్యతలు..... ప్రోటోకాల్ విధులు- అవగాహన, 8) గ్రామాలలో... క్లస్టర్లలో... మండల్ లో... సమస్త ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, సందర్శించిన ప్పుడు... అందుబాటులో ఉండి తగిన సమాచారం అందజేయాలి, 9) ప్రభుత్వం, సీసీఎల్ ఏ, కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దారు కేటాయించిన విధులను కూడా నిర్వహించాలి, తదితర పై విధులు- బాధ్యతలపై. %ా%. మీ జిల్లాలోని.... రెవెన్యూ అనుభవజ్ఞుల ( రెవెన్యూ ఎక్స్పర్ట్ ) లతో జీపీఓలుగా రావడానికి విల్లింగ్ ఇచ్చినటువంటి వారందరినీ సమీకరించి ఈ నెల 18, 19, 20 తేదీలలో ఒకరోజు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసుకోవాలని అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులను రాష్ట్ర నాయకత్వాన్ని కి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తరపున గరికె ఉపేంద్రరావు రాష్ట్ర అధ్యక్షులు, వి లక్ష్మీ నరసింహులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కారుమూరి చంద్రయ్య రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, కోన బోయిన ప్రసాద్ రాష్ట్ర కోశాధికారి తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తరపున ప్రకటన విడుదల చేశారు.

### భూ భారతి చట్టం పైనా అవగాహన సదస్సులు

ఈనెల 18వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఈ సెమినార్లు నిర్వహించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు పిలుపునిచ్చారు దీనిలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారత చట్టం పైన కూడా జిపిఏవోలుగా రానున్న వారికి అవగాహన కల్పించడం ప్రధాన కర్తవ్యం అని అన్నారు దీనిలో భాగంగా

1) భూభారతి 2025, ఆర్ ఓ ఆర్ చట్టం పై- అవగాహన,

2) వీఆర్వో ల విధులు- బాధ్యతలపై అవగాహన,

3) విలువలు - మనం పాటించాల్సిన పద్ధతులపై అవగాహన,

4) మానవ సంబంధాలు - అవగాహన,

5) పని (విధులు)- జీవితాన్ని మనం సమన్వయం చేసుకోవడం ఎలా ?- అవగాహన, 6) ఉద్యోగులు.. సర్వీస్ రూల్స్.. హక్కుల పై - అవగాహన కల్పించేందుకు వీలుగా ఈ సెమినార్లు నిర్వహిస్తున్నామని గరికె ఉపేంద్ర రావు తెలిపారు.

# ఇందిరమ్మ రాజ్యంలో రైతులు ఆగమాగం

- **బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



ఇందిరమ్మ రాజ్యం, రైతు రాజ్యం అను పేర్లతో రైతుల మీద కపట ప్రేమ ఒలకబోస్తూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వము నిత్యము మోసం చేస్తూనే ఉంది. రకరకాల కొర్రీలు పెడుతూ ధాన్యము సేకరణలో నిర్లక్ష్యము వహించుట వలన ధాన్యపు రాశులు పేరుకపోయి, చివరకు కొద్దోగొప్పో ధాన్యము కొనుగోలు చేసిన తరువాత కూడ మిల్లర్లు రకరకాలుగా రైతులను వేధిస్తూ దిగుమతులు చేసుకోకపవటం వల్లన అకాల వర్షానికి తడిచిన ధాన్యము తో రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుతున్న ప్రజా పరిపాలనలో కనీసం అకాల వర్షాలు పడతాయని తెలిసినప్పటికీ రైతులకు ఎక్కడ ఐ కె పి కేంద్రాలలో ఒక్క టార్పాలిన్ లను కూడ కనీసం అందించకుండా రైతులను నిలువు న మోసం చేస్తుంది. గత రెండు రోజులుగా కురిసిన వర్షానికి మండల కేంద్రము తో పాటు మండల పరిసరాల గ్రామాలలో కూడా చేతికొచ్చిన ధాన్యం ప్రభుత్వ అసమర్థ తో వర్షార్పణం ఐనది. రైతుల పాలిట కడగండ్లను మిగిల్చినది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వము రైతుల కు బోనస్ పేరుతో రకరకాల కొర్రీలు పెడుతూ ధాన్యము కోనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నది. గత రెండు రోజులుగా వచ్చిన అకాల వర్షానికి మండలంలోని దాదాపు 80 శాతం మంది రైతుల ధాన్యము తడిసి ముద్దయింది. కావున తక్షణమే ప్రభుత్వ అధికారులు ముఖ్యముగా గౌరవ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గారు స్పందించి వెనువెంటనే ఎటువంటి కొర్రీ లేకుండా ధాన్యంను కొనుగోలు చేసి, మిల్లులకు తరలించవలసిందిగా భారతీయ జనతా పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాము అదేవిధంగా ప్రతి ఐకెపి సెంటర్లో తగినంత టార్పలిన్ లు మరియు గన్ని సంచులను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.లేనియెడల ఈ అసమర్థ పాలన కు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ రైతులు తరపున రైతులతో కలసి భారీ ఎత్తున ఉద్యమం చేస్తాము అని తెలియ చేస్తున్నాము. అకాల వర్షానికి తడిచిన ధాన్యము ను పరిశీలించిన వారిలో పార్టీ నాయకులు పిట్టల వేణు, అడేపు మధు, నాగేశ్వర రావు మరియు రైతులు గుండా రంజిత్ రెడ్డి , పిట్టల హనుమంతు, పిట్టల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో కాంగ్రెస్ నిరసన జ్వాల..

- **సోనియా, రాహుల్ గాంధీపై ఈడీ చర్యలకు ధర్నా**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ పై వీడే ఇన్కమ్ టాక్స్ కేసులో బనాయించి కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరిస్తున్న బీజేపీ పార్టీపై ఏఐసిసి ఆదేశాల మేరకు పిసిసి పిలుపుమేరకు బుధవారం దేశవ్యాప్తంగా నిరసనలో భాగంగా నిరసన కార్యక్రమం నిర్వహించడంజరుగుతున్నది దాంట్లో భాగంగానే ఈరోజు ఖమ్మం నగరంలోని జీఎస్టీ ఆఫీస్ ఎదుట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.... ఈ దేశంలో బీజేపీ నిరంకుశ పాలన మోడీ, షా ల అరాచకత్వం ప్రతిపక్ష పార్టీని నేరుగా ఎదుర్కోలేక మా అగ్ర నాయకుడైన రాహుల్ గాంధీ గారిపై, సోనియా గాంధీ గారిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ మీ జేబులో ఉన్నటువంటి రాజ్యాంగ సంస్థలను వాడుకొని ఈడి ఇన్కమ్ టాక్స్ లాంటివి మీ ఇంట్లో పని మనుషుల్లాగా ఉసిగొలిపి రాహుల్ గాంధీ గారి పై సోనియా గాంధీ గారి పై కేసులు బనాయించి వారిని దెబ్బతీసే విధంగా మీ వ్యవహార శైలి ఉందని ఇలాంటి సిగ్గుమాలిన రాజకీయాలకు తెర తీసే ఈ బీజేపీ ప్రభుత్వాన్ని అతి త్వరలోనే భూస్థాపితం చేయడానికి కాంగ్రెస్ శ్రేణులు దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాము.. అదేవిధంగా బీజేపీ ప్రభుత్వం మోడీ షాలు కలిసి ఈ దేశంలోని రాహుల్ గాంధీని గాంధీ కుటుంబాన్ని అభాస పాలు చేయాలని బ్లాక్ మెయిల్ చేస్తూ ఇట్లాంటి కుటిర రాజకీయాలకు తెర తీసి ఎలక్షన్స్ వచ్చినప్పుడు గాంధీ కుటుంబంపై తప్పుడు ఆరోపణలు చేసి ఎలక్షన్లో లబ్ధి పొందాలని చూస్తున్న బిజెపికి కచ్చితంగా గుణపాఠం చెప్పే రోజు వస్తుంది గతంలోనే ఈ కేసులోని సుబ్రహ్మణ్యస్వామి అనే అతను ఆరోపణలు చేసి కేసు వేయడం జరిగింది ఆ కేసులో అన్ని విచారణలు జరిపి ఈ కేసులో ఎటువంటి తప్పుడు లేదని ఆనాడు కోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. కానీ ఈరోజు మళ్లీ అదే కేసుని బీహార్ ఎలక్షన్లు దృష్టిలో పెట్టుకొని రాహుల్ గాంధీ గారిపై గాంధీ కుటుంబం పై తప్పుడు ఆరోపణలు చేస్తూ వారు లబ్ధి పొందాలని చూస్తున్నారు వారి కచ్చితంగా తగిన గుణపాఠం చెప్తామని తెలియజేస్తున్నాము... బీజేపీ ప్రభుత్వం రాహుల్ గాంధీ గారి కుటుంబ ఆస్తులను దత్తు చేయాలనే ఒక ఆలోచనతో వీళ్ళని ఇరుకున పెట్టాలి వీళ్ళు






రాజకీయాలు ప్రజలకు సేవ చేయకూడదనే ఒక బలమైన దృఢ సంకల్పాన్ని పట్టుకొని ముందుకు పోతున్నారు ఇవన్నీ తిప్పి కొట్టడానికి బీహార్ లో ఖచ్చితంగా బిజెపికి బుద్ధి చెప్తామని తెలియజేస్తున్నాము....

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ....ఈనాడు దేశంలోని రాహుల్ గాంధీ గారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీని నిర్వీర్యం చేయాలని ఇట్లాంటి ద్వంద వైఖరి ప్రదర్శిస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని ఇట్లాంటి ఆరోపణలు ఎన్ని చేసినా కాంగ్రెస్ పార్టీని మీరు ఏమీ చేయలేరని కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజల కోసం పనిచేస్తుందని మీరు మాత్రం అనిల్ అంబానీ ముకేశ్ అంబానీ లాంటి కొంతమంది వ్యాపార వ్యక్తుల కోసం మీ రాజకీయ వ్యవస్థ నడుస్తుంది వీటన్నిటికీ తగిర బుద్ధి చెప్పే రోజు వస్తుంది రాహుల్ గాంధీని కానీ కాంగ్రెస్ పార్టీని గాని మీరేమీ చేయలేరని ఈ సందర్భంగా మేము తెలియజేస్తున్నాం ఇలాంటి కేసులకు భయపడం ఈ కేసులో ఆల్రెడీ కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీ గారికి వారి కుటుంబానికి గతంలోనే కోర్టులు క్లియరెన్స్ ఇచ్చిందని బిజెపి ప్రభుత్వం బీహార్ ఎన్నికల్లో దృష్టిలో పెట్టుకొని రాహుల్ గాంధీ గారిపై ఎలాంటి ఆరోపణలు చేసి మీరు కాలం ఎల్లబుచ్చుకోవాలని చూస్తున్నారు కచ్చితంగా మీకు బీహార్ ప్రజలు దేశ ప్రజలు బుద్ధి చెప్తారని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాము...

నగర మేయర్ పునుగొల్ల నీరజ గారు మాట్లాడుతూ... బిజెపి ప్రభుత్వం రాహుల్ గాంధీ గారి పై చేసిన ఆరోపణలు కచ్చితంగా ప్రజలు గమనిస్తారు మీరు రాజ్యాంగ వ్యతిరేక శక్తులు కానీ మేము రాజ్యాంగ పరిరక్షణ శక్తులమని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాం ఇలాంటి కేసులకు కాంగ్రెస్ పార్టీ గానీ రాహుల్ గాంధీ గారి కుటుంబం గానీ కాంగ్రెస్ శ్రేణులు గాని భయపడరని మిమ్మల్ని కచ్చితంగా ఎదుర్కోవడానికి మేము ఎప్పుడు సిద్ధంగానే ఉంటాం మీరు దొంగ దారిలో మమ్ములను దెబ్బతీయాలని చూసిన ఏమాత్రం కూడా వెనకంజు వేయమని తెలియజేస్తున్నాం ఈ ఆరోపణలు మాకేమి కొత్త కాదు మీరు లబ్ధి పొందాలని చూస్తున్నారు మీకు సరైన గుణపాఠం చెప్తామని ఈ సభ ముఖంగా తెలియజేస్తున్నాము....

ఈ కార్యక్రమంలో వీరితోపాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హనుమంతరావు, ఆత్మ కమిటీ ఛైర్మన్ దిరిశాల చిన్న వేంకటేశ్వరరావు,నగర కార్పొరేటర్లు మిక్కిలినేని మంజులనరేందర్, పైడిపల్లి కవితసత్యనారాయణ, మలీదు వేంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్,కొప్పేర సరిత ఉపేందర్,మండడపు లక్ష్మీ మనోహర్, గజ్జల లక్ష్మీ వెంకన్న,పాకాలపాటి విజయ నిర్మల శేషగిరి, కమర్తపు మురళీ, రాపర్తి శరత్, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, ముస్తఫా రఫీదా బేగం,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు,సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు గజ్జెల్లి వెంకన్న, షేక్ రషీద్, నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు నరాల నరేష్, బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, నగర కాంగ్రెస్ నాయకులు కిలారి అనిల్, దొడ్డా ప్రవీణ్ కుమార్, బొమ్మ ఉదయ్, సంపటం నరసింహారావు, షేక్ రజీ, బెజ్జం గంగాధర్, భూక్యా సురేష్ నాయక్,మహమూద్,వాసిం భాయ్,కాసిన్ని శ్రీనివాస్,జెర్రిపోతుల అంజనీకుమార్, నూకారపు వేంకటేశ్వరరావు, పర్వత శ్రీనివాస్, బోడా శ్రావణ్, కలిమెల భద్రం,పాల్వంచ కృష్ణ, విప్లవ కుమార్ పటేల్, హారిక నాయుడు,కొత్తపల్లి పుష్ప,ఉరుకొండ చంద్రిక, భవాని ప్రతిభారెడ్డి, జ్యోతి, రమాదేవి, సమీరా తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అత్యదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యర్రా శ్రీకాంత్‌కు ఎమ్మెల్సీ తాతా మధు నివాళులు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించిన యెర్ర శ్రీకాంత్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పరామర్శించి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కామ్రేడ్ శ్రీకాంత్ సీపీఎం పార్టీకి చెందిన ప్రముఖ నాయకులుగా, ప్రజల సమస్యలపై ఎల్లప్పుడూ పోరాడుతూ, కమ్యూనిస్ట్ ఉద్యమం



పట్ల, కార్మికవర్గ పోరాటాల పట్ల వారు జీవితాంతం చూపిన నిబద్ధతను గుర్తుచేసుకు న్నారు. వారి మరణం సిపిఎం పార్టీకి మరియు సమాజానికి తీరని లోటు అని తాతా మధు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండలం మాజీ జడ్పీటీసీ వర ప్రసాద్, నాయకులు ఇంటూరి శేఖర్, మల్లిదు వెంకన్న, ధనాల శ్రీకాంత్, రవి నాయక్, ముక్కాల రాజేష్, లెనిన్ చౌదరి, మాటేటి కిరణ్, యెర్ర అప్పారావు, ఎర్ర మల్లికార్జున్, నాయకులు పాల్గొన్నారు.